# బలగం BALAGAM TV

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ మంగళవారం 04 ఫిబ్రవరి 2025 | www.balagamtv.com | పేజీలు 4


## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు మోహన్ బాబు, మంచు మనోజ్

**బలగం టీవీ, హైదరాబాద్**



టాలీవుడ్ సినీ నటుడు మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం కింద తనకు రక్షణ కల్పించాలంటూ కొన్ని రోజుల క్రితం తన ప్రతినిధి ద్వారా మోహన్ బాబు ఒక లేఖను పంపించారు. బాలాపూర్ మండలం జల్‌పల్లి గ్రామంలో తాను నివాసం ఉంటున్న ఇంట్లోకి మనోజ్ అక్రమంగా ప్రవేశించారని, ఆస్తులు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

మోహన్ బాబు వేసిన పిటిషన్‌పై ఇటీవల రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎదుట మంచు మనోజ్ విచారణకు హాజరై వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం మోహన్ బాబు కలెక్టర్‌ను కలవడానికి వచ్చారు. ఆ తరువాత మంచు మనోజ్ కూడా కలెక్టరేట్‌కు వచ్చి అధికారులను కలిశారు.

# రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు

- తెలంగాణ నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- కవచ్ 4.0 కోసం ట్రయల్స్
- 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెస్తాం
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్




**బలగం టీవీ, హైదరాబాద్**

రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు నిధులు ప్రకటించినట్టు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలోని రైల్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవతుంతోదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. త్వరలో తెలంగాణకు నమో భారత్, అమృత్ భారత్ రైళ్లు రాబోతున్నట్లు గుడ్ న్యూస్ చెప్పారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అధునాతన సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామన్న ఆయన.. కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉండటంతో జాప్యం జరుగుతోందని అన్నారు.

"ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి ట్రాక్‌లను పరిశీలించాం... ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను అనుసరిస్తున్నాం.. వందేభారత్ స్లీపర్ రైళ్లు ట్రయల్ రన్ జరుగుతోంది. అత్యంత ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం ఈ టెక్నాలజీ ఉంది. మరో 1,026 కి.మీ.మేర ఏర్పాటు చేస్తున్నాం.. 2026లోపు దేశవ్యాప్తంగా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం.. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పుతాం..తెలంగాణ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి.. ఆ రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి... పేదలు, సామాన్యుల కోసం నమో భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చాం... త్వరలో దేశమంతటా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రారంభించనున్నాం.. ఈ రైళ్ల ద్వారా పేదలు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు" అని కేంద్ర మంత్రి తెలిపారు. కాగా, బడ్జెట్‌లో రైల్వేలకు కేంద్రం రూ. 2.65 లక్షల కోట్లు కేటాయించింది. అంతే కాదు, కొత్తగా 200 వందేభారత్, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమోభారత్ రైళ్లను వచ్చే మూడేళ్లలో పట్టాలెక్కించనున్నట్టు తెలిపారు.

సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లను నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు.



## ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టుకు కేటీఆర్

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. బిఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే అంశానికి సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌కు కెటిఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జత చేసింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను జతచేసింది ధర్మాసనం. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లా వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి వీటిని విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈనెల10న పాత పిటిషన్‌తో కలిపి విచారణ చేస్తామని సుప్రీంకోర్టు వెల్లడిస్తూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది.

కాగా.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడంపై సుప్రీం స్పందిస్తూ.. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా అంటూ సుప్రీం ప్రశ్నించింది.స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీకి ధర్మాసనం ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

## ఉప ఎన్నికలకు పోరుకు సిద్ధమవ్వాలి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**బలగం టీవీ, హైదరాబాద్**



బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారంఎక్స్(ట్విటర్)లో కేటీఆర్ ఒక కీలక పోస్ట్ చేశారు. 'సుప్రీంకోర్టు గత తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైన వేటు పడుతుందని,ఫిరాయింపుదారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి , సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన సంగతి తెలిసిందే. వీళ్లపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు.

## కుంభమేళా తొక్కిసలాట దురదృష్టకరం

- సుప్రీం కోర్టు

**బలగం టీవీ, హైదరాబాద్**

కుంభమేళా తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఉత్తరప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దేశ వ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ మేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీం కోర్టులో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకత్వాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యూపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనల విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు ఇచ్చింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లు షురూ

- కరీంనగర్‌లో 9 మంది, నల్లగొండలో ఒకరు
- కరీంనగర్‌లో తొలిరోజు పట్టభద్రుల స్థానానికి ఆరు నామినేషన్లు
- ఉపాధ్యాయ స్థానానికి మూడు నామినేషన్లు



**బలగం టీవీ, కరీంనగర్**

మెదక్-నిజామాబాద్-కరీంనగర్-అదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్‌లో తొలి రోజు 9 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 6 నామినేషన్లు, ఉపాధ్యాయ స్థానానికి 3 నామినేషన్లు వచ్చాయి. కాగా, ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి రెండింట్లోనూ నామినేషన్లు వేశారు. మొత్తం 13 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. అభ్యర్థులకు తగిన సూచనలు సలహాలు అందించేందుకు కలెక్టరేట్ ఆవరణలోనే అధికారులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.

వరంగల్- ఖమ్మం-నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తొలి నామినేషన్ దాఖలైంది. ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ వేశారు.

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఆరుగురు అభ్యర్థులు ఎనిమిది సెట్ల నామినేషన్లు, ఉపాధ్యాయుల స్థానానికి ముగ్గురు అభ్యర్థులు ఐదు నామినేషన్లు వేశారు. వీరిలో ఇద్దరు అభ్యర్థులు పట్టభద్రుల, ఉపాధ్యాయుల స్థానాలు రెండింటికి నామినేషన్ వేశారు. పట్టభద్రుల స్థానంలో సిలివేరి శ్రీకాంత్ (జమ్మికుంట), గవ్వల లక్ష్మి (దేవునిగూడెం), చాలిక చంద్రశేఖర్ (హైదరాబాద్), మంచికట్ల ఆశమ్మ (ఆదిలాబాద్), కంటె సాయన్న (మేడ్చల్), దూడ మహిపాల్ (ధర్మపురి) నామినేషన్లు వేశారు. ఉపాధ్యాయుల స్థానానికి సిలివేరి శ్రీకాంత్, చాలిక చంద్రశేఖర్, కూర రఘోత్తంరెడ్డి (గోనెపల్లి) నామినేషన్లు వేశారు. సిలివేరి శ్రీకాంత్, చాలిక చంద్రశేఖర్ అటు పట్టభద్రుల స్థానానికి, ఇటు ఉపాధ్యాయుల స్థానానికి నామినేషన్లను దాఖలు చేశారు. కరీంనగర్ కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి ఈ నామినేషన్లను స్వీకరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు తాను రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నానని, ఈనెల 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. 8,9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడంతో నామినేషన్ల స్వీకరణ ఉండదని, మిగతా పని దినాల్లో ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామని ఆమె తెలిపారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి పూర్తికాగానే ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సందేహాలను నివృత్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ర్యాలీలు, సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆమె సూచించారు.

## సమన్వయంతోనే సమస్యలు పరిష్కరించాలి



- కేంద్ర హెూంశాఖ

**బలగం టీవీ, హైదరాబాద్**

ఉమ్మడి ఏపీ విభజన అంశాలపై ఢిల్లీలోని కేంద్రహెూంశాఖ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. హెూంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ సీఎస్ లు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా పరిష్కారం కాని ప్రధానాంశాలపై అధికారులు చర్చించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైనా ఈ భేటీలో చర్చ జరిగినట్టు సమాచారం.

ఇటీవల కేంద్ర హెూం శాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఎఎస్ అధికారి గోవింద్ మోహన్ తొలిసారి ఏపీ విభజన చట్టంపై సమీక్ష చేపట్టారు. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత విభజన చట్టం అమలుపై కేంద్ర హెూం శాఖ కార్యదర్శి లోతుగా సమీక్షించారు. విభజన చట్టం 9, 10 షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజన, ఆస్తులు, అప్పుల పంపకాలపై ఎక్కువ చర్చ జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఉన్నాయన్నట్లు వెల్లడించారు. వాతావరణం సానుకూలంగా ఉన్నప్పుడే సమస్యలు కూడా త్వరగా పరిష్కారం అవుతాయని అధికార వర్గాలు వెల్లడించినట్లు తెలుస్తోంది.

విదేశీ సంస్థల నుంచి ఉమ్మడి రాష్ట్రంలో తీసుకున్న అప్పుల వ్యవహారంలో న్యాయ సలహా ప్రకారం వెళ్లాలని హెూం శాఖ కార్యదర్శి సూచించారు. దీనికి ఇరు రాష్ట్రాలు తమ అడ్వకేట్ జనరల్ నుంచి అభిప్రాయం తీసుకుంటామని చెప్పగా, త్వరగా తీసుకోవాలని హెూం కార్యదర్శి చెప్పినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల ఏజీలు చెప్పే అభిప్రాయానికి అనుగుణంగా తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని వెల్లడించిన హెూం శాఖ కార్యదర్శి. విభజన, ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో రెండు రాష్ట్రాలకు హెూం కార్యదర్శి కీలక సూచనలు చేసినట్లు సమాచారం. 20 సంస్థలకు సంబంధించిన నిధుల పంపకాల్లో ఉన్న సమస్యలపై ఇరువురు సానుకూల దృక్పదంతో ఉండాలని కేంద్ర హెూం కార్యదర్శి తెలిపారు. రాష్ట్ర ఉన్నతాధికారుల స్థాయిలోనే అవకాశం ఉన్నంత వరకు పరిష్కారానికి ప్రయత్నం చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వాధినేతతో చర్చించి కొలిక్కి తీసుకురావాలని సూచించారు. తమకే ఎక్కువ రావాలని ఇద్దరూ పట్టుపడితే, ఇద్దరికీ నష్టం వస్తుందని హితవు పలికినట్లు సమాచారం.

ఒకరి అభిప్రాయం మరొకరు కాదని కోర్టుకు వెళితే, కేంద్రంగా తాము ఏమీ చేయలేమని, ఎప్పటికి తేలుతుందో కూడా చెప్పలేని పరిస్థితి రావొచ్చని హెూం శాఖ కార్యదర్శి అన్నట్లు సమాచారం. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజక్టులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ స్పష్టం చేసినట్లు సమాచారం.

## 20న ఎప్‌సెట్ నోటిఫికేషన్

**బలగం టీవీ, హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) నోటిఫికేషన్ ఈనెల 20న విడుదల కానుంది. సోమవారం ఎప్‌సెట్ కమిటీ మొదటి సమావేశాన్ని హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఉన్న జేఎన్టీయూ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ, ఎప్‌సెట్ చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఈ పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాంవెంకటేశ్, ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయకుమార్‌రెడ్డి, సభ్యులు ఎస్ తారాకళ్యాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎప్‌సెట్ కన్వీనర్ డీన్‌కుమార్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 20న నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని తెలిపారు. 25 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు తుది గడువు ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం నుంచి వంద శాతం సిలబస్‌ను ఉపయోగించి ఎప్‌సెట్ ప్రశ్నాపత్రాలను రూపొందింస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 29 నుంచి మే ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే రెండు నుంచి ఐదో తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం ఈనెల 20 నుంచి https://eapcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

## కేసీఆర్‌కు నోటీసులు..


**బలగం టీవీ, హైదరాబాద్**



మాజీ సీఎం కేసీఆర్‌కు లీగల్ నోటీసులు అందాయి. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ లీగల్ నోటీసులు పంపింది. ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి హాజరుకావడం లేదంటూ, కాబట్టి ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని 'ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ' సోమవారం నోటీసులు పంపింది. శాసనసభలో ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని, అందువల్ల ఆయన శాసనసభ్యుడిగా కొనసాగే అర్హతను కూడా కోల్పోయారని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని లేదంటే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు.

## అయోధ్య రామమందిరం ప్రధాన పూజారికి బ్రెయిన్ స్ట్రోక్

**బలగం టీవీ, హైదరాబాద్**



ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య రామమందిరం ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. సత్యేంద్ర దాస్ వయసు 85 సంవత్సరాలు. 1992లో రామ జన్మభూమి వద్ద బాబ్రీ మసీదును కూల్చివేసిన తర్వాత, తాత్కాలిక రామ మందిరానికి పూజారిగా వ్యవహరించారు. ఇటీవల అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలోనూ సత్యేంద్ర దాస్ ప్రముఖ పాత్ర వహించారు. ప్రస్తుతం రామ మందిరానికి ఆయనే ప్రధాన పూజారి.

కొన్నాళ్లుగా షుగర్, బీపీతో బాధపడుతున్న ఆయన ఫిబ్రవరి 2 లక్నోలోని ఓ ఆసుపత్రిలో చేరారు. అయితే, ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. అయితే తమ చికిత్సకు సత్యేంద్ర దాస్ స్పందిస్తున్నారని డాక్టర్లు వెల్లడించారు.

## మహాకుంభమేళాకు కోట్లాది మంది..

**బలగం టీవీ, హైదరాబాద్**

వసంత పంచమిని పురస్కరించుకుని మహాకుంభమేళాలో సోమవారం అత్యంత ముఖ్యమైన మూడో అమృతస్నానానికి కోట్లాది మంది తరలివచ్చారు. తీవ్రమైన చలి, రవాణాపరమైన ఇబ్బందులను సైతం తట్టుకొని ప్రయాగ్‌రాజ్‌కు మిలియన్ల కొద్దీ భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము 4గంటల నుంచే పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం సహా ఇతర ఘాట్ల వద్దకు తరలివెళ్లారు. ఒక్కరోజే సుమారు ఐదు కోట్ల మంది భగవంతుని నామస్మరణ చేస్తూ పుణ్యస్నానాలు ఆచరించినట్లు సమాచారం. అఖాడాలు, నాగసాధవులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పుష్ప వర్షం కురిపించారు.

మౌనీ అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటను దృష్టిలో ఉంచుకుని అధికారగణం ఈ సారి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టింది. భక్తులు అందరూ త్రివేణి సంగమం వద్దకు తరలిరాకుండా ఇతర ఘాట్ల వద్దకు కూడా వెళ్లేందుకు కుంభమేళాలో విస్తృత ప్రచారం చేశారు. ఒకే ఘాట్ వద్ద కాకుండా అన్ని ఘాట్లకు భక్తులు తరలివెళ్లేలా చర్యలు తీసుకున్నారు. తద్వారా ఎలాంటి అపశ్రుతి చోటు చేసుకోకుండా కోట్లాది మంది అమృత స్నానాలు ఆచరించారు. అదే సమయంలో ఈ సారి అదనపు భద్రత చర్యలు కూడా యూపీ

మిగితా 2వ పేజీలో

## హైడ్రా ప్రజావాణికి 71 ఫిర్యాదులు

**బలగం టీవీ, హైదరాబాద్**

గేటెడ్ కమ్యూనిటీల మాదిరి కాలనీల చుట్టూ రహదారులను నిర్మించిన పక్షంలో వాటిని వెంటనే తొలగించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి 71కి పైగా ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులపై అక్కడికక్కడే హైడ్రా అధికారులతో చర్చించి చర్యలకు హైడ్రా కమిషనర్ ఆదేశించారు. మొత్తం ఫిర్యాదుల్లో అధికభాగం పార్కులు, రహదారుల కబ్జాలే ఉన్నాయని.. లే ఔట్ ప్రకారం రహదారులుండేలా చూడాలని సూచించారు.

ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను గూగుల్ మ్యాప్స్‌ద్వారా పరిశీలించి.. దశాబ్దం క్రితం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులకు కూడా చూపించి.. సమస్య పరిష్కారానికి చర్యలు సూచించారు. ఫిర్యాదుదారులు సంప్రదించాల్సిన హైడ్రా అధికారులను పరిచయం చేసి.. వారు విచారణకు వచ్చిన సమయంలో అన్ని వివరాలు అందజేయాలని సూచించారు. ఒకప్పుడు సెప్టిక్ ట్యాంకుల కోసం కేటాయించిన స్థలాలను.. ఇప్పుడు వినియోగంలో లేవని.. వాటిని ప్రజావసరాలకు కేటాయించిన స్థలంగానే పరిగణించాలని.. ఎవరైనా కబ్జాలుచేస్తే వెంటనే వాటిని తొలగించాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

కాప్రా మున్సిపాలిటీలో వంపుగూడ పక్కన ఉన్న ఎన్ ఆర్ ఐ కాలనీవాళ్లు ప్రహరీ నిర్మిం చారు. చందానగర్ సర్కిల్ 21లోని మాతృశ్రీనగర్‌లో పార్కులో కొంత భాగాన్ని, పార్కులో ఉన్న

మిగితా 2వ పేజీలో

# కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు

● **లోక్‌సభలో రాహుల్ గాంధీ**

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు,



ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో నిర్వహించిన కులగణన గురించి ప్రస్తావించారు.. తెలంగాణలో కులగణన పూర్తి చేశామని, 90 శాతం జనాభా ఈ వర్గాలే ఉన్నట్టు తేలిందన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు రాహుల్‌గాంధీ. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించలేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడిపోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

# నేడు క్యాబినెట్ భేటీ, అసెంబ్లీ



**బలగం టీవి, హైదరాబాద్**

రాష్ట్ర కేబినెట్ నేడు ఉదయం 10 గంటలకు సమావేశం కానుంది. బిసి సబ్ కమిటీ కులగణన నివేదిక, ఎస్సీ వర్గీకరణ అమలు అంశాలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేబినెట్ భేటీ తర్వాత 11 గంటలకు అసెంబ్లీలో వాటిపై చర్చించి ఆమోదించనున్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించనుంది. శాసనమండలి, శాసనసభలో ఈ రెండు నివేదికలను ప్రవేశపెట్టి చర్చించనున్నారు.కేంద్ర ప్రభుత్వానికి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో పంచాయతీరాజ్ చట్టంలో పలు సవరణలు చేసింది. అందులో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించింది. ఆ విధానంలోనే 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. అయితే బిసిలకు రిజర్వేషన్లను తగ్గించడంపై రాష్ట్ర హైకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారించిన హైకోర్టు రిజర్వేషన్‌లను తగ్గించి ఎన్నికలు జరపాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇది గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని అభిప్రాయపడింది.

అంతేకాకుండా రిజర్వేషన్లను పాటించని ఎన్నికలను ఎందుకు రద్దు చేయకూడదని ప్రశ్నించింది. అయితే సుప్రీం మార్గదర్శకాల ప్రకారం చేయాలంటే అందుకు రాష్ట్రంలోని బిసిల జనాభాను తేల్చాలి. బిసి గణన జరిపి జనాభాలో వారి శాతాన్ని ఖరారు చేయాలి. ఈ నేపథ్యంలోనే డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా బిసిల రిజర్వేషన్‌లను ప్రభుత్వం ఖరారు చేయనుంది.



## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం..

**- 122 దరఖాస్తుల స్వీకరణ**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ ,రాజన్న సిరిసిల్ల:**

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లావణ్య-రాజ్ తరుణ్ కేసులో మస్తాన్ సాయి అరెస్ట్

**బలగం టీవి, హైదరాబాద్**

లావణ్య-రాజ్ తరుణ్ కేసులో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోకాపేట వద్ద మస్తాన్ సాయ నార్సింగ్ పోలీసులు అరెస్టు చేశారు.పలువురు అమ్మాయిలతో ప్రయివేటు గా ఉన్న సమయంలో వీడియోలు రికార్డ్ చేసినట్లు మస్తాన్ సాయిపై ఆరోపణలు ఉన్నాయి.ప్రైవేట్‌గా గడిపిన వీడియోలతో బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నట్లు పోలీసుల గుర్తించారు.లావణ్యకు చెందిన కొన్ని వీడియోలను మస్తాన్ సాయి రికార్డు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ వీడియోలను పోలీసులకు లావణ్య అందజేసింది.మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ లో 200 వీడియోలకుపైగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## సోనియా గాంధీకి సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు

**బలగం టీవి, హైదరాబాద్**

సభా హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారంటూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి బీజేపీ ఎంపీలు నోటీసులు అందిం చారు. పార్లమెంటు ఉభయ సభల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ సోనియా గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని నోటీసుల్లో పేర్కొన్నారు. భారత రాష్ట్రపతిపై రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన కొన్ని వ్యాఖ్యలు రాష్ట్రపతి హెూదాకు, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయిని.. ఈ అంశానికి ఉన్న తీవ్రతను పరిగణనలోకి తీసుకుని ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అయితే, రాష్ట్రపతి తన ప్రసంగాన్ని చివరి వరకు కొనసాగించలేకపోయారని.. అలసిపోయారని పూర్ అంటూ సోనియా గాంధీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాక్యాలు వివాదాస్పదంగా మారాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**బలగం టీవి, హైదరాబాద్**

డొనాల్డ్ ట్రంప్ దూకుడైన నిర్ణయాలు తీసుకుంటుండడంతో ప్రపంచ వాణిజ్య రంగం కుదుపులకు గురవుతోంది. వివిధ దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై ట్రంప్ సుంకాలు పెంచడం అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేస్తోంది. దాంతో, భారత స్టాక్ మార్కెట్ కూడా గత కొన్నిరోజులుగా ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల పవనాలు వీస్తుండడంతో, భారత స్టాక్ మార్కెట్ సూచీలు నేడు నష్టాల్లో ముగిశాయి. ఈ సాయంత్రం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 319 పాయింట్లు నష్టపోయి 77,186 వద్ద ముగిసింది. నిఫ్టీ 121 పాయింట్లు కోల్పోయి 23,361 వద్ద స్థిరపడింది.

# బీసీ కులగణనపై కాకి లెక్కలు

● **ఎమ్మెల్సీ కవిత**

**బలగం టీవి, హైదరాబాద్**



రాష్ట్రంలో కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత అన్నారు. కరీంనగర్‌లో ఆమె నేడు మీడియాతో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇళ్లు ఉన్నాయని, ఆనాడు కేంద్ర ప్రభుత్వం తేల్చిన జనాభా మూడు కోట్ల 50 లక్షలు కాగా, 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే లో కోటి మూడు లక్షల ఇళ్లు, మూడు కోట్ల 68 లక్షల జనాభా ఉన్నట్లు తేలిందని గుర్తించారన్నారు. కేవలం నాలుగేళ్లలో చేసిన లెక్కలతో 20 లక్షల ఇళ్లు పెరిగాయని, 2014-2024 వరకు పదేళ్లలోపు ఎన్ని ఇళ్ళు ఎంత జనాభా ఉండాలి అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోందని, జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెప్పిందని, 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇళ్లు పెరిగితే 2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాల్సి ఉంటుందని కవిత అన్నారు. 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులే 13 లక్షల 78 వేల ఇచ్చిందని, ప్రభుత్వం కనీసం 12 లక్షలు పెరిగినట్లు కూడా చూపించడం లేదని, ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని, ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలని, ఇవి కాకి లెక్కలు కావా? అని ప్రశ్నించారు.

జనాభా లెక్కలపై అనుమానం ఉందని కవిత అన్నారు. మీ ప్రభుత్వం చేసిన లెక్కలు కరెక్టే అయితే, సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలి కదా అని అన్నారు. మూడు కోట్ల 50 లక్షల మంది సర్వే రిపోర్ట్ వెబ్ సైట్ లో ఉంచాలని డిమాండ్ చేశారు. ఇది చిన్న విషయం%ౌ% కాదు పెద్ద విషయం%ౌ% ప్రభుత్వం ఆగమాగం చేస్తోందన్నారు. మంత్రివర్గ సమావేశం వెంటనే అసెంబ్లీ సమావేశం, సమావేశంలో ఇది లఘు చర్చ అని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.బీజీ జనాభా అంటే చిన్న చూపుస్తున్నారని కవిత అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 46.2 శాతం ముస్లిం మైనార్టీల 10% మొత్తం 56% బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, బీఆర్ఎస్ పై నేపం నెట్టి ఎన్నికలను దూరం చేసే ప్రయత్నం చేయొద్దని, కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇంకా మిస్ అయిన వారి కోసం మళ్ళీ అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 15 రోజులపాటు రివ్యూకు అవకాశం ఇచ్చి ఎన్ రోల్ చేసుకోని వారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ తర్వాత బీసీ సంఘాలను కలుపుకొని బీసీ సాధికారత, రాజకీయంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ దక్కే వరకు పోరాడుతామన్నారు. జనాభా లెక్కలు తక్కువ చేసి చూపించే విధంగా చూడవద్దని ఆమె కోరారు. కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ప్రస్తుతం ప్రకటించిన జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.




## లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ**

**బలగం టీవి, హైదరాబాద్**

లక్ష డప్పులు, వేయి గొంతుకల సాంస్కతిక కార్యక్రమానికి అనుమతిపై సీఎం, డీజీపీ, హైదరాబాద్ సీపీ పున: సమీక్షించి అనుమతివ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకష్ణ మాదిగ కోరారు. ఈ కార్యక్రమం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భావించొద్దన్నారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఏ రోజూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పని చేయదన్నారు. మాదిగల వారసత్వంగా వచ్చిన కుల వత్తి చెప్పులు కుట్టడం ఎప్పుడో మాదిగలకు దూరం అయిందనీ, మిగిలింది మాదిగల డప్పు వాయిద్యాలేనన్నారు. మాదిగల సాంస్కతిక వాయిద్యమైన డప్పులు కూడా కాలక్రమేనా దూరం అవుతోందని.. కానీ ప్రతి ఉద్యమంలో ప్రతి ఊరిలో తమ మాదిగ డప్పు కీలకంగా మారిందని గుర్తు చేశారు.పల్లెల్లో కనుమరుగవుతున్న డప్పులు మళ్ళీ పునర్ జీవం పోసుకోవాలని ఉద్దేశంతో ఈ లక్ష డప్పులు,వేయి గొంతుకల కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అనుమతి కోసం మరోసారి ఉన్నత స్థాయి అధికారులను కలవడానికి వెళ్లి విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలందరూ క్రమశిక్షణతో ఉన్నారనీ, వారు పూర్తిగా నాయకత్వం మాటకు కట్టుబడే ఉంటారన్నారు. అయితే అసాంఘిక శక్తులు చొరబడే ప్రమాదం ఉందని.. కానీ అలా జరిగితే అది ఎవరు చేస్తారో కనిపెట్టే బాధ్యత ఇంటలిజెన్స్, ప్రభుత్వానిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, నాయకులు పథ్వి రాజు యాదవ్, మాదిగ కళా నాయకుడు దరువు ఎల్లన్న మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ ఇస్మాయిల్, రెడ్డి జాగతి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాదిగ మేధావులు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు అర్రెపల్లి రాజేందర్, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు నరేంద్ర బాబు మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నరసింహా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

**-మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు**

**-ఎస్పీ అఖిల్ మహాజన్**



**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో మహిళల ,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం, పోలీస్ అక్క లు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గడిచిన నెల రోజుల వ్యవధిలో పోలీస్ అక్క అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యాసంస్థలలో 134 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో విద్యార్థిని,మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 03 కేసులు,08 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలుఅపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని అన్నారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని,ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు .

విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరిస్తుంది..

- **తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు..**
- **ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**




**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

ప్రజా ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న,కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు.సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించక పోవడానికి నిరసిస్తూ టీపీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ

బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఎక్కడ ఉంటే ఆ రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయిస్తుందని, బీహార్, ఢిల్లీలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రాలకే కేంద్ర బడ్జెట్ లో పెద్ద పీట వేస్తోందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రనికి మొండి చేయి చూపెడుతుందని అన్నారు.

రాష్ట్రంలోని 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులుఉన్నారని, బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం చేసిన దానికి సిగ్గుపడాలని,8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చేతకానితనం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు కేంద్ర మంత్రులు ఒక్కసారన్న కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి మా తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వండి అని అడిగిన పాపనపోలేదని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బేషాజాలకు పోకుండా ఒక సభలో నరేంద్ర మోడీని తెలంగాణ రాష్టనికి పెద్దన్న పాత్ర పోషించాలని కోరారని, ఆయన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి న్యాయం చేయడం లేదని అన్నారు. బయ్యారం ఉక్కు కర్మగారాన్ని పట్టించుకోకుండా పక్క రాష్టంలో విశాఖ స్టీల్ గురించి మాట్లాడతారు. పాలమూరు రంగారెడ్డికి నిధులు ఇవ్వమంటే వాళ్లు పోలవరం గురించి మాట్లాడుతారని అన్నారు.మహానగరలు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుంది,హైదరాబాద్ విశ్వ నగరంగా ముందుకు పోతుందని,కనీసం ఒక్క రూపాయి కూడా హైదరాబాద్ అభివృద్ధి కేటాయించలేదని అన్నారు.

మహిళా మంత్రిగా నిర్మల సీతారామన్ మహిళ లోకాన్ని విస్మరించిందని,పేదలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదని,మన రాష్టం నుండి లక్షల కోట్లు పన్నుల రూపంలో తరలించకపోతున్న రాష్ట్రానికి నిధులు కేటాయించడం లేదని అన్నారు. బీజేపీ ఎంపీ కేంద్రమంత్రుల వైఫల్యానికి నిదర్శనమే రాష్ట్రానికి నిధులు కేటాయించలేకపోవడం అని,తెలంగాణ రాష్ట బడ్జెట్లో అన్ని వర్గాల వారికి తమ ప్రాధాన్యత కల్పిస్తామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా ప్రజా ప్రభుత్వం ఆడంబరాలకు పోవడం లేదని,వాస్తవానికి దగ్గరగా ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని అన్నారు. కేంద్రాన్ని సహకరించాలని ఎన్నిసార్లు కోరిన పట్టించుకోవడం లేదని,బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో పతనం తప్పదని అన్నారు.

# లక్షల డప్పులు - వేల గొంతులు : సామాజిక సమానత్వ పోరాటం



మన దేశ చరిత్రలో, దేశ ఆర్థిక, సామాజిక రంగ ప్రగతిలో మాదిగ సమాజం కీలక పాత్ర పోషించింది. కష్టార్జిత జీవన విధానంలో నిలబడి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో గొప్ప కృషి చేసిన మాదిగలు, కులవృత్తుల మీదే ఆధారపడి జీవించాల్సిన పరిస్థితి ఉండటం, సామాజిక సమానత్వం లేకపోవడం వంటి అంశాలు మాదిగల అభివృద్ధికి పెద్ద అడ్డుకట్టలుగా మారాయి. ఇది వారికి ఆర్థిక దారిద్ర్యాన్ని మాత్రమే కాకుండా సామాజిక స్థిరత్వాన్ని కూడా దూరం చేసింది. కులవృత్తుల బంధనంలో చిక్కుకున్న ఈ వర్గానికి విద్య, ఆర్థిక అవకాశాలు దక్కాల్సిన స్థాయిలో అందకపోవడం మాదిగల జీవితాలను దుర్భరంగా మార్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చొరవతో రిజర్వేషన్ల ద్వారా బడుగు బలహీనవర్గాల ప్రజలకు విద్యా , ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించినప్పటికీ , కొన్ని జాతుల ప్రజలకు ఆ ఫలాలు అనుకున్న స్థాయిలో అందలేదు. అందులో ముఖ్యులు మాదిగలు, వారికి సరైన న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ఒకటే మార్గం అని దశాబ్దాలుగా ఆ జాతి ప్రజలు పోరాడుతూనే ఉన్నారు. ఆ పోరాటాన్ని ముందుండి నడిపిన నాయకుడు మందకృష్ణ మాదిగ.

మందకృష్ణ మాదిగ పేరు వినగానే సామాజిక న్యాయ పోరాటం, దళితుల హక్కుల కోసం ఆరాటం మన కళ్ల ముందుకొస్తాయి. దశాబ్దాలుగా సామాజిక అవగాహన కోసం అంకితభావంతో పనిచేస్తున్న మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని దళితుల, పీడితుల శ్రేయస్సుకు అంకితం చేశారు. మందకృష్ణ మాదిగ కేవలం నాయకుడిగా మాత్రమే కాక, న్యాయం కోసం నిరంతరం పోరాడే యోధుడిగా, మాదిగల మనోభావాలకు ప్రతినిధిగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడిగా అందరి గుండెల్లో నిలిచిపోయారు.

తెలంగాణలోని సామాన్య కుటుంబంలో జన్మించిన మందకృష్ణ మాదిగ, చిన్నప్పటి నుంచే మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై ఆవేదన చెందారు. ఈ ఆవేదన ఆయనను సామాజిక ఉద్యమాలవైపు నడిపింది. 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) స్థాపించి దాని ద్వారా ఎస్సీ వర్గీకరణపై తన ఉద్యమాలను ప్రారంభించారు.ఎస్సీ వర్గీకరణ అనేది అన్ని ఎస్సీ కులాల న్యాయమైన హక్కుల పంపిణీకి తోడ్పడుతుందని, కొన్ని కులాలు అన్ని ప్రయోజనాలు పొందుతుండగా, ఇతర కులాలకు ఆ అవకాశం దూరమవుతోందని, ఇది అసమానతలకు దారితీస్తుందని, వర్గీకరణ ద్వారా ఈ సమస్యలు తొలగించవచ్చని మందకృష్ణ అనేక వేదికలపై తన గళం విప్పారు. శాంతియుత నిరసన ర్యాలీలు, నిరాహార దీక్షలు, కోర్టు కేసులు, ప్రజల్లో చైతన్య సృష్టి ఇలా అన్ని విధాలా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడారు. ఎస్సీ వర్గీకరణకు బీసీలు, ఇతర వర్గాల ప్రజలు, ప్రతినిధులు సైతం మద్దతు తెలుపుతున్నారంటే, అది కేవలం మందకృష్ణ అనేక దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాల ఫలితమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమం చేస్తూనే మందకృష్ణ మాదిగ అనేక సామాజిక పోరాటాల్లో పాల్గొన్నాడు , అందులో గుండెజబ్బులకు ఉచిత చికిత్స, వృద్ధుల, వితంతు, వికలాంగుల పెన్షన్ల పెంపు వంటివి ముఖ్యమైనవి. అది 2004 సంవత్సరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వారం రోజులకు, తనను కలిసి గుండె జబ్బు వచ్చిన వ్యక్తికి చికిత్స కొరకు సహాయం అడుగగా పూర్తి ఖర్చు నేను భరించలేను అని వైఎస్ చెప్పడం, ప్రభుత్వం చికిత్స చేయించకపోతే ధర్నా చేస్తా అని చెప్పిన మందకృష్ణ అలుపెరుగని పోరాటంతో ప్రభుత్వం దిగొచ్చి ప్రజల జీవన స్థాయిని మెరుగుపరచడానికి కీలకంగా నిలిచిన ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించింది. తద్వారా బడుగు బలహీనవర్గాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు మందకృష్ణ మాదిగ. ఆ పథకమే ఇప్పటికీ పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తుంది.

సమాజంలోని అసమానతలపై , మాదిగల హక్కుల కోసం అహర్నిశలు పోరాడుతున్న మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం భారత ప్రభుత్వం ఇచ్చిన గౌరవంగా నిలిచింది. ఆయనకు పద్మశ్రీ పురస్కారం దక్కడం కేవలం వ్యక్తిగత గౌరవం కాదు, అసమానతలను తొలగించి సమానతా సమాజం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రతి సామాజిక కార్యకర్తకు దక్కిన గౌరవం.

మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించినప్పుడి నుండి చేసిన అలుపెరుగని పోరాటం వల్ల 2000లో నాటి ఉమ్మడి రాష్ట ప్రభుత్వం దిగొచ్చి ఎస్సీ వర్గీకరణను అమలు చేశారు, కానీ కొన్ని అభ్యంతరాలు రావడంతో 2004లో సుప్రీం కోర్టు మార్గదర్శకాల వల్ల నిలిపివేయడం జరిగింది. తదనంతరం మంద కృష్ణ మాదిగ పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు. మంద కృష్ణ మాదిగ నిరంతర ఒత్తిడి కారణంగా కేంద్ర ప్రభుత్వం 2024 లో సుప్రీం కోర్టుకు అఫిడవిట్ సమర్పించి వర్గీకరణకు మద్దతు ప్రకటించింది, రెండు దశాబ్దాల మలిదశ వర్గీకరణ ఉద్యమం తరువాత 2024లో వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ వర్గీకరణ అంశంలో చూపిన సానుకూల వైఖరి దళితుల అభ్యున్నతి పట్ల తనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం.

ఎస్సీ వర్గీకరణ అంశంలో కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్నప్పటికీ, వర్గీకరణ అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి దృఢ నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఇది మాదిగల చిరకాల ఆకాంక్షలకు తీరని నష్టం కలిగిస్తోంది. ఉద్యోగాల భర్తీలో సైతం వర్గీకరణ జరగకపోవడం వల్ల వారు అవకాశాలు కోల్పోవలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మాదిగల ఆవేదనను గుర్తించి, వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తుంది. సుప్రీం కోర్టు తీర్పు సైతం అనుకూలంగా ఉన్న సందర్భంలో, ఇంకా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కబెట్టకుండా ఎలాగైనా వర్గీకరణ అమలు చేసి తీరాల్సిందే అని, మాదిగలు వారి ఐక్యతను చాటే సమయం ఆసన్నమైంది అని నిర్ణయించుకొని లక్షల డప్పులు - వేల గొంతులు అనే కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు మందకృష్ణ మాదిగ.

లక్షల డప్పులు - వేల గొంతులు కేవలం ఒక కార్యక్రమం కాదు, ఇది మాదిగల ఆత్మగౌరవం, న్యాయమైన హక్కుల సాధన ఉద్యమం. అందరికీ సమాన హక్కులు అందించాలనే లక్ష్యానికి ఇది ప్రతీక. హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న తలపెట్టిన ఈ కార్యక్రమానికి రాష్టవ్యాప్తంగా విశేష స్పందన వస్తుంది. ఇంటికో దప్పుతో బయలు దేరి హైదరాబాద్ రండి మన వర్గీకరణ మనం సాధించుకుందాం అని మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు ప్రతీ గుండెను తట్టి లేపుతుంది. బీసీ సంఘాలు , కుల సంఘాలు , కవులు, కళాకారులు, జర్నలిస్ట్ సంఘాలు, ఇలా అన్ని వర్గాల ప్రజలు ఈ లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇది సామాజిక సమానత్వ పోరాటానికి కొత్త ఊపునిచ్చింది. పేరు చివర రెడ్డి, నాయుడు, చౌదరి, యాదవ, గౌడ్, రావు అని పెట్టుకుంటుండగా, మాదిగలు మాత్రం ఎందుకు పెట్టుకోకూడదని సంకల్పించిన మందకృష్ణ తన పేరు చివర మాదిగను చేర్చి మందకృష్ణ మాదిగగా మారి.. రాష్టవ్యాప్తం గా ఉన్న లక్షలాది మాదిగ కుటుంబాల్లో స్థైర్యాన్ని నింపి, సామాజిక సమానత దిశగా తొలి విజయం సాధించారు. ఆనాటి నుండి మాదిగల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ...చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ అమలుకు న్యాయపరంగా ఉన్న అన్ని అడ్డంకులు తొలగేలా చేసి.. సంపూర్ణ విజయానికి అడుగు దూరంలో నిలిచారు. ఇగ మిగిలింది చివరి అంకం. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి రాష్ట ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయడమే. ఇందు కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్షల డప్పులు - వేల గొంతులు కార్యక్రమం, ఎస్సీ వర్గీకరణను అమలు చేసేలా రాష్ట ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తోడ్పడాలని, మందకృష్ణ మాదిగ మూడున్నర దశాబ్దాలుగా చేస్తున్న ఉద్యమ ఆకాంక్షలు ఈ ఏడాది సంపూర్ణంగా నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



**–శరత్ గౌడ్ బొమ్మ**
**రాష్ట అధికార ప్రతినిధి,**
**బీజేవైయం, తెలంగాణ**
**9614633333**

# కన్నప్పలో రుద్రుడిగా ప్రభాస్




**ఏప్రిల్ 25న విడుదల కానున్న 'కన్నప్ప'**

**బలగం టీవీ, హైదరాబాద్**

మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కన్నప్ప. భారీ తారాగణంతో రూపొందుతున్న ఆ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం తాజాగా పోస్టర్ షేర్ చేసింది. రుద్ర పాత్రలో ప్రభాస్ కనిపించనున్నారని చెప్పింది. "ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు!! శివాజ్ఞ పరిపాలకుడు!!!" అని టీమ్ పేర్కొంది. ఏప్రిల్ 25న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. హిందీ మహాభారత సిరీస్‌ను తెరకెక్కించిన ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తున్నారు. ఇందులో కీలకమైన పరమశివుడి పాత్రలో బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటిస్తున్నారు. . అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై రూపుదిద్దుకుంటున్నది ఈ చిత్రం.

ప్రభాస్ రుద్ర రూపంలో దర్శనమిచ్చే ఈ లుక్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆయన వేషధారణ, ముఖ కవళికలు చూస్తుంటే దైవత్వం ఉట్టిపడేలా ఉన్నాయి. ఇప్పటికే అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతీ మాతగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లుక్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

# 300 కోట్లు దాటిన 'సంక్రాంతికి వస్తున్నాం'




**బలగం టీవీ, హైదరాబాద్**

సంక్రాంతి కానుకగా గత నెల 14న థియేటర్లలోకి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' బాక్సాపిస్ వద్ద కలెక్షన్ల విధ్వంసం సృష్టిస్తోంది. విడుదలై 20 రోజులు కావొస్తున్నా కలెక్షన్లు మాత్రం స్టడీగా కొనసాగుతున్నాయి. వీకెండ్స్‌లో థియేటర్ల ముందు హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో వసూళ్ల పరంగా ఈ సినిమా పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది. ఇక ఇప్పటివరకు ఈ చిత్రానికి రూ. 303 కోట్లు వచ్చినట్లు తాజాగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రీజనల్ ఫిల్మ్ కేటగిరీలో ఈ చిత్రం ఆల్‌టైమ్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిందని పోస్టర్ విడుదల చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ కలిసి నిర్మించిన ఈ సినిమాకు భీమ్స్ సంగీతం అందించారు. మూవీ ఆల్బమ్‌లోని దాదాపు అన్ని పాటలు సూపర్ హిట్‌గా నిలిచాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా వెంకటేశ్ హీరోగా ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు.



# 8 నుంచి సీసీఎల్

**బలగం టీవీ, హైదరాబాద్**

సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 11వ సీజన్ ఫిబ్రవరి 8న బెంగళూరులో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో తెలుగు వారియర్స్ జెర్సీని ఆవిష్కరించారు. టీమ్ కెప్టెన్ అఖిల్ అక్కినేని మాట్లాడుతూ సీసీఎల్ ఆడుతూ పెరిగా. ఇప్పటికి నాలుగు సార్లు టైటిల్ గెలిచాం. ఈ సారి కూడా టైటిల్ మాదే. ఎంటైర్టైన్ చేయాలనే పాషన్‌తో వస్తున్నాం. ఈ నెల 14, 15 తేదీల్లో ఉప్పల్ స్టేడియంలో ఆడుతున్నాం. వచ్చి సపోర్ట్ చేయండి' అని కోరారు. 'క్రికెట్ అనేది నా ఛైల్డ్‌వుడ్ డ్రీం. సీసీఎల్ ఫార్మాట్‌తో నా కల నెరవేరింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ ఇందూరికి థ్యాక్స్ చెప్పుకుంటున్నా. దేశంలోని ప్రముఖ మైదానాల్లో క్రికెట్ అడటం అదృష్టం. అఖిల్ అగ్రెసివ్ కెప్టెన్. తన ఎత్తుగడలు బావుంటాయి. సచిన్‌జోషి ఈ టీమ్‌కి ఓనర్‌తోపాటు ఆటగాడు కూడా. క్రేజీ టీమ్‌తో వస్తున్నాం.. కప్ కొడతాం.' అని ఎస్.ఎస్.తమన్ నమ్మకంగా చెప్పారు. అఖిల్ పాషనేట్ క్రికెటర్ అని, తమన్ టీమ్‌లో స్పిరిట్‌ని తీసుకొచ్చారని, సచిన్ జోషి చెప్పారు. ఇంకా అశ్విన్, రఘు, ఆది, సామ్రాట్, సీసీఎల్ వ్యవస్థాపకుడు విష్ణువర్ధన్ ఇందూరి, రికా వ్యాలీ ఛైర్మన్ షోరబ్ అర్ఫాత్ కూడా మాట్లాడారు. ఈ నెల 8న బెంగళూరులో జరిగే మ్యాచ్‌లో తెలుగు వారియర్స్ జట్టు కర్ణాటక బుల్డోజర్స్‌తో పోటీపడనుంది. ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో భోజ్‌పురి దబ్బాంగ్స్‌తో, 15న చెన్నై రైనోసతో తలపడనుంది. 23న సూరత్‌లో బెంగాల్ టైగర్స్‌తో ఆడుతుంది.

# లెక్కలు మారబోతున్నాయి

- **నాగచైతన్య**

**బలగం టీవీ, హైదరాబాద్**

నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోహైదరాబాద్‌లో 'తండేల్ జాతర' పేరుతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో నాగచైతన్య మాట్లాడుతూ "ఈ సినిమా షూటింగ్ అయిపోయినప్పుడు నేను చాలా బాధపడ్డాను. అసలు అరవింద్ గారు, బన్నీవాసు, ఈ టీమ్ లేకుండా నేను తర్వాతి సినిమా ఎలా చేస్తానా అని భయం వేసింది. ఫలానా డైరెక్టర్లతో చేస్తే హిట్ వస్తుందని చాలా మంది హీరోలు అనుకోవచ్చు.. కానీ నాకు మాత్రం గీతా ఆర్ట్స్ అలాంటిది. ఇక ఈ తండేల్ సినిమా స్టోరీ ఐడియా చెప్పినప్పుడే చెప్పా నేను ఈ సినిమా చేస్తానని. అయితే నేను రియల్ లైఫ్ తండేల్ రాజు క్యారెక్టర్‌లోకి వెళ్లేందుకు కాస్త టైమ్ అడిగా. దానికి డైరెక్టర్ చందు నాకు టైమ్ ఇచ్చారు.. నన్ను నమ్మారు.. చందూతో నాకు ఇది మూడో సినిమా.. కొన్నిసార్లు నా కంటే ఎక్కువ నా గురించి తనే ఆలోచిస్తాడు.. ఇలాంటి మంచి ఫ్రెండ్, డైరెక్టర్ దొరికినందుకు నేను లక్కీ. ఇక సాయి పల్లవి గురించి ఎవరు మాట్లాడినా.. మేము పల్లవితో కలిసి పనిచేయాలన ఎకుంటున్నాం అనే అంటున్నారు. ఈ మధ్య కాలంలో ఇంత పాజిటివ్ టాక్ ఏ యాక్టర్ మీదా లేదు.. ఇక ఈ సినిమాకి నిజమైన రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్. అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. థియేటర్లలో ఖచ్చితంగా దుల్లగొట్టేస్తాం." అని అన్నారు. ఇక చైతూ స్పీచ్ చివరిలో రైటర్ కార్తిక్ వచ్చి "రాసి పెట్టుకోండి అక్కినేని లెక్కలు మారబోతున్నాయ్" అంటూ డైలాగ్ కొట్టారు.





# హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్

- **అన్నాబెల్ సదర్లాండ్‌కు బెలిండా క్లార్క్ అవార్డు**

**బలగం టీవీ, మెల్‌బోర్న్**

ఆస్ట్రేలియన్ క్రికెట్ అవార్డ్స్ 2025లో ట్రావిస్ హెడ్ (30) ప్రతిష్టాత్మకమైన అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్నాడు. అలానే మెన్స్ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా అందుకున్నాడు. శ్రీలంక టెస్ట్ పర్యటనలో ఉన్న హెడ్ ప్రత్యక్షంగా అవార్డును అందుకోలేకపోయాడు. వర్చువల్‌గా అవార్డును స్వీకరించాడు. తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. హెడ్ గత సంవత్సరంలో ఆస్ట్రేలియా తరఫున అద్భుతంగా రాణించాడు. టెస్టులు, వన్డేలు, టీ20లలో కలిపి 1,427 పరుగులు చేశాడు. టెస్టులు, టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. వన్డేల్లో రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్‌లో దూకుడు, కీలక సమయాల్లో పరుగులు చేయగల సత్తాతో హెడ్ ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతడి కెరీర్‌ను 2021 యాషెస్ సిరీస్‌లో బ్రిస్బేన్‌లో చేసిన సెంచరీ మలుపు తిప్పింది. అప్పటి నుంచి హెడ్ అటాకింగ్‌ని అలవాటుగా మార్చుకున్నాడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆసీస్ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.

మరోవైపు బెలిండా క్లార్క్ అవార్డు (ఉత్తమ మహిళా క్రికెటర్)ను అన్నాబెల్ సదర్లాండ్ గెలుచుకుంది. మెన్స్ %ట20క్ష్మీ% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఆడమ్ జంపా నిలిచాడు. మహిళల %ట20క్ష్మీ% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును జార్జియా వేర్‌హామ్ అందుకుంది. డొమెస్టిక్ దేశీయ ప్లేయర్స్ ఆఫ్ ది ఇయర్‌గా బ్యూ వెబ్‌స్టర్ (మెన్స్, జార్జియా వోల్ (ఉమెన్స్) నిలిచారు. బ్రాడ్‌మాన్ యంగ్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు సామ్ కొన్‌స్టాస్‌ను వరించింది.



# ఆ షాట్‌లతో యువరాజ్ సంతోష పడి ఉంటాడు


- **అభిషేక్ శర్మ**

**బలగం టీవీ, హైదరాబాద్**

టీమిండియా బ్యాట్స్ మెన్ అభిషేక్ శర్మ ఇంగ్లాండ్‌తో చివరి టీ20లో సెంచరీతో చెలరేగాడు. ఐదో టి20లో సిక్స్ ల వర్షం కురిపించడంతో భారత జట్టు 150 పరుగుల తేడాతో గెలిచింది. బౌలింగ్ లో కూడా శర్మ రెండు వికెట్లు తీశారు. తొలి బంతి నుంచి దాటిగా ఆడి పరుగులు చేయడానికి ప్రయత్నిస్తునే ఉంటానని భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపారు. కెప్టెన్, కోచ్ మద్దతు ఇచ్చారని, ఇప్పుడు ఇదే విధంగా ఆడాలని వారు సూచించారని, తనకు ఎలాంటి సమ్యలు లేవన్నారు. రషీద్ బౌలింగ్ లో సిక్స్ కొట్టడం అద్భుతంగా ఉందని, స్ట్రెయిట్ డ్రైవ్ సిక్స్ కొట్టడంతో యువరాజ్ సింగ్ సంతోష పడి ఉంటాడని, తాను క్రీజులో 15 ఓవర్లు పాటు ఉండాలని కోరుకుంటున్నారన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లు 140 నుంచి 150 కిలో మీటర్ల వేగంతో బంతులు వేసినప్పుడు ఒక సెకన్ కంటే ముందుగానే సిద్ధంగా ఉండాలన్నారు. బంతి తగినట్లుగానే స్పందించి తన షాట్లు ఆడానని అభిషేక్ శర్మ తెలియజేశారు.

# ఇన్‌స్టాలోకి బ్రహ్మానందం...

**బలగం టీవీ, హైదరాబాద్**



తెలుగు సినీ పరిశ్రమలోని దిగ్గజాల్లో బ్రహ్మానందం ఒకరు. నాలుగు దశాబ్దాలుగా తన నటనతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తూనే ఉన్నారు. ఇక సోషల్ మీడియాలో బ్రహ్మానందం లేని మీమ్ కంటెంట్ ను ఊహించుకోలేము. అలాంటి బ్రహ్మి సోషల్ మీడియాలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయన ఇన్స్టాగ్రామ్ లో ఖాతా తెరిచారు. బ్రహ్మానందం ఇన్‌స్టాలోకి వచ్చిన క్షణాల్లోనే ఆయనను ఫాలో అయ్యేవారి సంఖ్య భారీగా పెరిగిపోయింది. లక్షన్నరకు పైగా ఆయనను ఫాలో అవుతున్నారు.